విశాలాంధ్ర అనకాపల్లి
ఆదివారం 5, మే 2024

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర - పాయకరావుపేట : వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడిందని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సతీమణి శ్రీదేవి ఆరోపించారు. మండలంలోని ఈదటం, పాల్మాన్ పేట గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అనేకమైన హామీ లిచ్చి, అధికారంలోకి వచ్చాక అవినీతి, అరాచకం, కబ్జాలు, దోపిడీలతో ప్రజల జీవితాలను నాశనం చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు కమలం గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనితకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మీ భూములు లాక్కోవడానికి జగన్ కొత్త చట్టం..

ఉపాధి హామీ కూలీలతో కొణతాల భేటీ...

అడ్డాం గ్రామంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళా కూలీలు

విశాలాంధ్ర - కశింకోట : మండలంలో అడ్డాం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో శనివారం కొణతాల రామకృష్ణ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023) పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చట్టాన్ని తీసుకువచ్చారని జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే ఈ చట్టం ద్వారా రైతుల భూములను బలవంతంగా లాగేసుకుంటారని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మీ గ్రామాలు ఎంత అభివృద్ధి చెందాయో చూసారని తరువాత 2019 ఎన్నికల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కొడుకు ఒక్క ఛాన్స్ అని అడిగితే తండ్రి రాజశేఖర్ రెడ్డిని దృష్టిలో పెట్టుకొని మీరందరూ ఒక ఛాన్స్ ఇచ్చారని ఆ ఒక్క ఛాన్స్ తోటే మన రాష్ట్రం అధోగతి పాలు చేసి అప్పుల ఉభి లోకి నెట్టేసాడు అని తెలియజేసారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తాను చేసిన తర్వాతే మరలా మీ ముందుకు వచ్చి 2024 ఓట్లు అడుగుతాను అన్నా ముఖ్యమంత్రి మద్యపాన నిషేధం చేశాడా అని మహిళలను అడుగగా మహిళలు అందరూ లేదు అని ఎక కంఠంతో చెప్పారు మద్యపానం నిషేధం చేయకపోగా సొంతంగా బినామీ పేర్లతో సారా వ్యాపారాన్ని నడుపుతూ కోట్ల రూపాయలు సంపాది స్తున్నాడని అలాగే ప్రతి ఇంటిలో అమ్మ ఒడి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తానన్న జగన్ ఒక్కరికి మాత్రమే ఇచ్చాడని అది కూడా పూర్తిగా నెరవేర్చలేదని ఇటువంటి దుష్ట పరిపాలన చేస్తున్నాడు కనుక సొంత ఇంటిలో వాళ్లే సొంత మనుషులే మా అన్నకు ఓటు వేయద్దని ఈరోజు చెప్పుకునే పరిస్థితి వచ్చిందంటే ఈ పరిపాలన ఎలా ఉందో మీరే ఆలోచించాలని అన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ మహిళలందరికీ జిల్లాలో ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని అలాగే ప్రతి ఆడపడుచుకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని మీకు ఎంతమంది పిల్లలకు ఉంటే అంతమందికి అమ్మ ఒడి పథకం వర్తిస్తుందని అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రతి పేదవాడికి చేరుతాయని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు గాజు గ్లాస్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గుర్తు కమలం పువ్వు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు బాగోవాలన్న యువతకు ఉపాధి కల్పించాలని పరిశ్రమలు నిర్మించాలన్న మన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ గుర్తు గాజు గ్లాస్ పైన ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గుర్తు కమలం పువ్వు పైన రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు ను ప్రధానమంత్రిగా సరేంద్ర మోడీని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,పొన్నగంటి అప్పారావు, కాయల మురళిదర్, ఇందుకూరి పర్మ, రెడ్డి కన్నబాబు, గుంటూరు అబ్బాయి రాజు, గుంటూరు రాజు, కలగా సోమేశ్వరరావు, కర్రీ సత్య నారాయణ, ద్వారపురెడ్డి సత్తిబాబు, హనుమంతు సత్తిబాబు, గొంతిన చిరంజీవి, జెర్రిపోతుల నూకునాయుడు, దొడ్డి నాగేశ్వర రావు, రెడ్డి మహేష్, కనుమూరి అప్పలరాజు, ఇందుకూరి రామకృష్ణ ఏ.ఎస్‌పేట, అడ్డాం గ్రామాలలో ఉపాధి హామీ పథకం కూలీలు మహిళలు కార్యకర్తలు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 6న అనకాపల్లికి ప్రధాని రాక

సీఎం రమేష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఈనెల 6న ఎన్నికల ప్రచారం నిమిత్తము ప్రధాని నరేంద్ర మోడీ అనకా పల్లి వస్తున్నారని కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తెలిపారు. జాతీయ రహదారిపై గల బిజెపి ఎన్నికల కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జిల్లాలో గల కసింకోట మండలం తాళ్లపాలెంలో ఈనెల 6న సాయంత్రం నాలుగు గంటలకు జరిగే భారీ బహిరంగ సభలో మోడీ పాల్గొంటారని తెలిపారు. ఆయనతోపాటు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. అలాగే ఉమ్మడి విశాఖ జిల్లాలోని ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు తుని, పత్తిపాడు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొం టారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని సీఎం రమేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నాయకులు బుద్ద నాగ జగదీశ్వరరావు, టిడిపి నాయకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బోని తాతారావు

విశాలాంధ్ర - నక్కపల్లి : ఉపాది హామీ కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు కూలీలకు అందరకు మంచి జరుగుతుందని పోల వరం ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు ఎత్తిపోతల ద్వారా నీరు అందిస్తామని పత్తి రైతుకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తాం అని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసు కున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినా వెంటనే నేరవేస్తం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నకపల్లి మండలం అధ్యక్షుడు శ్రీ ప్రగడ చక్రారావు, వుమ్మడి గోవింద్ రాష్ట్ర సమన్వయకర్త మత్స్యకారుడు, కార్యదర్శి చిరంజీవి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రభివృద్ధి వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యం

విశాలాంధ్ర - చీడికాడ : రాష్ట్రభివృద్ధి వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లీ అనూరాధ అన్నారు మండలంలోని చుక్కపల్లి అర్జునగిరి పెదగోగాడ జి కొత్తపల్లి తదితరులలో గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని పలు పథకాలు ప్రవేశపెట్టారన్నారు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అనూరాధను ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు ఎంపీపీ కూరచా జయమ్మ నారాయణమూర్తి జడ్పిటిసి శారదవరలక్ష్మి జానకిరామ్ దర్మిశెట్టి కొండబాబు పాల్గొన్నారు

వరి కుప్పలు దగ్ధం

విశాలాంధ్ర - కే కోటపాడు : ఈ మండలం కింతాడ శివారు రామ చంద్రపురం గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి కొద్దిపాటి ఆస్తి నష్టం జరిగింది. గ్రామంలో ఇటీవల యూకలిప్టస్ తోటను తొలగించి అక్కడ రాలిన ఆకులకు నిప్పు పెట్టడంతో పక్కనే బండారు అప్పలనాయుడు కు చెందిన పశువులపాక కు నిప్పురవ్వలు అంటుకున్నాయి. పాకతో పాటు అక్కడ ఉన్న రెండు వరికుప్పలు మూడు మామిడి చెట్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. సబ్బవరం నుండి అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

అతుల్ కుమార్ అంజన్ ఆశయాల సాధనకై పోరాడాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సీపీఐ జాతీయ నేత, రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అంతుల్ కుమార్ అంజన్ మృతి చెందడం కార్మిక,కర్షక లోకానికి తీరని లోటని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొర బాబు సంతాపం వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏర్పాటు చేసిన డాక్టర్ స్వామినాథన్ కమిషన్ లో సభ్యుడు గా కూడా పని చేశారని దొరబాబు తెలిపారు.ఢిల్లీలో జరిగిన మహోన్నత రైతు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప పోరాట యోధుడు అతుల్ కుమార్ అంజన్ రైతుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని దొరబాబు అన్నారు. విద్యార్థి ఉద్యమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ లో చేరిన నాటి నుండి ఇప్పటి వరకు నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన గొప్ప పోరాట యోధుడు అతుల్ కుమార్ అంజన్ గొప్ప వక్త గా అందరి మనసులను గెలుసుకున్న ప్రజా నాయకుడు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాల నిర్వహించడం ద్వారా మాత్రమే అతుల్ కుమార్ అంజన్ కి ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని దొరబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తిబాబు, పోతురాజు, సత్యనారాయణ, రమణ, నూకరాజు, సూరిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం కార్మికులతో మలసాల భరత్ కుమార్

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని కొత్తపల్లి బుచ్చయ్యపేట గ్రామంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారిని మలసాల భరత్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పని విధానాన్ని అయన మెచ్చుకున్నారు ఎన్నో ఏళ్లుగా చెట్లు,కాలువలను శుభ్రపరుస్తున్న కూలీలసేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి సీనియర్ కార్యకర్త సత్తల సామ్యూల్ వైసీపీలో చేరారు. వీరికి భరత్ కుమార్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు...ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని అనకాపల్లి ని అభివృద్ధి చేస్తానని ఈ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, కోన నాయుడు, కరణం శ్యామ్, అద్దేపల్లి శ్రీనివాసరావు, ఊడి చినబాబు, బుదిరెడ్డి రాజు, చెల్లిబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన శ్రీ ప్రకాష్ విద్యార్థి రియాన్ష్

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో యుకెజి చదువుతున్న విద్యార్థి బి.రియాన్ష్ ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడు. ఐదు సంవ త్సరాల రియాన్ష్ ఆన్లైన్ ద్వారా జరిగిన ఎంపిక ప్రక్రియలో కేవలం 9 సెకన్లలో దక్షిణ అమెరికా ఖండములో 13 దేశ జెండాలను గుర్తించి ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సాధించాడు. అంతే కాకుండా ఈ విద్యార్థి ప్రపంచ పటంలో దేశాలను గుర్తించడంతో పాటు ప్రపంచ దేశ రాజధానులను, భారత దేశంలోని రాష్ట్రాల రాజధానులను గుర్తించడంలో కూడా ప్రతిభ కనబరుస్తున్నాడు. విద్యార్థి ఈ రకమైన ఘనత చిన్న వయస్సులోనే సాధించడం హర్షణీయమని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యాసంస్థల అధినేత సిహెచ్. వి.కె. నరసింహారావు అభినందించారు.

నర్సీపట్నంలో విజయ దుందుభి మోగించనున్న టీడీపీ

యాదవ జేఏసీ నాయకులు వంశీ నర్సింగరావు

విశాలాంధ్ర - నర్సీపట్నం : రాష్ట్రంలో విజయదుందుబి మ్రోగించే దిశగా పయనిస్తున్నదని రాష్ట్ర యాదవ జేఏసి ప్రధాన కార్యదర్శి ఒమ్మి నర్సింగ రావు యాదవ్ అన్నారు. నర్సీపట్నం అసెంబ్లీ నియోజక వర్గ తెలుగుదేశం కూటమి అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గెలుపే లక్ష్యంగా నర్సీపట్నం యాదవ సంఘం నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శని వారం నాతవరం మండలం మండలం తాండవ, మాధవ నగరం, నాతవరం, శరభవరం, నాయుడు పాలెం గ్రామాలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఒమ్మి నర్సింగ రావు యాదవ్ మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వంలో ప్రజలు దుర్మార్గ పాలనను అనుభవించారని, గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి కాన రాలేదన్నారు. రాష్ట్రం బాగు పడాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఒమ్మి నూకరాజు యాదవ్, పక్కుర్తి వెంకటరమణ యాదవ్, ఒమ్మి మల్లేష్ యాదవ్, తెలుగు యాదవ మహాసభ అధికార ప్రతినిధి పిల్లా వెంకటేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో పెరుగుతున్న పార్టీల కార్యాలయాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గ కేంద్రమైన పాయకరావుపేటలో పలు రాజకీయ పార్టీల కార్యాలయాల ఏర్పాటు రోజురోజుకీ పెరుగుతున్నాయి. తాజాగా కూటమి కార్యాలయం కూడా ప్రారంభించారు. కూటమి పార్టీలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే ఒక భవంతిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంగా ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు గతంలో ప్రస్తుత కూటమి అభ్యర్థిని వ్యతిరేకించిన టిడిపి నాయకులు ఏర్పాటు చేసుకున్న టిడిపి కార్యాలయం మరొకటి ఉంది. అలాగే చిరంజీవి సేవా సమితి కార్యాలయంగా ఏర్పాటై, అనంతరం ప్రజారాజ్యం పార్టీ కార్యాలయంగా, ఆ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన తర్వాత ప్రస్తుతం జనసేన పార్టీ కార్యాలయంగా ఒకటి ఉంది. దీనికి తోడు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ను ప్రకటించిన తర్వాత జాతీయ రహదారి శ్రీ ప్రకాష్ సమీపంలో బిజెపి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఒక కార్యాలయం ప్రారంభించారు. కూటమి పార్టీలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు పార్టీ కార్యాలయాలు ఉన్నప్పటికీ తాజాగా పాయకరావుపేటలో కూటమి కార్యాలయం ఒకటి ఏర్పాటు చేశారు. మూడు పార్టీలకు సంబంధించి మూడు వేర్వేరు కార్యాలయాలు ఉన్నప్పటికీ ఎవరి పార్టీ కార్యక్రమాలు వారి వారి పార్టీ కార్యాలయంలో నిర్వహించుకుంటున్నారు. కూటమిలో ఒక పార్టీకి చెందినవారు వేరొక పార్టీ కార్యాలయంలోకి వెళ్లకపోవడం కూటమి కార్యాలయం ఏర్పాటు చేసినట్లుగా పలువురు గుసగుసలాడుతున్నారు. ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీలలో ఉన్న పార్టీలు కలిసినప్పటికీ, ఆయా పార్టీలలో ఉన్న నాయకులు మధ్య భేదాభిప్రాయాలు అలాగే ఉన్నాయా, లేదా అన్ని మర్చిపోయి ఎన్నికల్లో కలిసి పని చేస్తున్నారా అనే అనుమానాలు అందరిలోనూ ఉన్నాయి. దీనికి అనుగుణంగానే కూటమి కార్యాలయం ఏర్పాటు చేసినట్లుగా పలువురు చర్చించుకుంటున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పాయకరావుపేట పట్టణంలో ఉండగా, దానికి ఎదురుగా మరో కార్యాలయం ఏర్పాటయింది. పార్టీ టికెట్ సంపాదించుకున్న బోని తాతారావు ఎస్.రాయవరం మండలం, అడ్డరోడ్డులో మరొక కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అలాగే జాతీయ రహదారి పై జంక్షన్ వద్ద వైసిపి కార్యాలయం ఉన్నప్పటికీ, మరో కార్యాలయాన్ని ప్రారంభించగా అది కొద్దిరోజులకి మూతపడింది. ఇటీవల మరొక వైసిపి కార్యాలయాన్ని ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. మొత్తం మీద ఎన్నికల పుణ్యమా అని పాయకరావుపేటలో 5 పార్టీ లకు గాను 9 పార్టీ కార్యాలయాలు ఉన్నాయి. ఎన్నికల ముగిసిన తర్వాత 9 పార్టీ కార్యాలయాల్లో 5 కార్యాలయాలు మిగులుతాయిని పలువురు అభిప్రాయం చేస్తున్నారు. పార్టీల నాయకుల మధ్య ఉన్న విభేదాలు ఇన్ని పార్టీ కార్యాలయాలు పుట్టుకు రావడానికి కారణం అని పలువురు అంటున్న మాట..

సుందరపుకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

విశాలంధ్ర - అచ్యుతాపురం : మండలంలో మడుతూరు గ్రామంలో శుక్రవారం రాత్రి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి పార్టీ ఎల మంచిలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయనకు మడ తూరు గ్రామ ప్రజలు, ఎరికిరెడ్డి పాలెం ప్రజలు ఘన స్వాగతం పలికారు. జిల్లా జనసేన పార్టీ కార్య దర్శి మోటూరు శ్రీ వేణి ఆధ్వర్యంలో ఆయనకు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్. వెంకట్రావు అన్నారు. శనివారం ఆయన స్థానిక శాఖ గ్రంథాలయంను సందర్శించి తనిఖీ నిర్వ హించారు. విద్యార్థులకు లైబ్రరీకి ప్రతిరోజు వస్తు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలన్నారు. పాఠకు లంతా గ్రూప్ వన్, గ్రూప్ ఫోర్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నామని కార్యదర్శి వారికి పాఠకులు వివ రించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిని విద్యార్థినీ, విద్యార్థులు స్థానిక లైబ్రేరియన్ డి.కోటేశ్వరరావు, ఎలమంచిలి లైబ్రేరి యన్ ఆనందరావు, వాడచీపురుపల్లి లైబ్రరీ యన్ అజయ్ చిరు సన్మానం చేశారు.

వైసీపీ నాయకులు గ్రామాల్లో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట : ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పెంటకోట గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పాల్తేరు గ్రామంలో దేవవరపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, ఎస్. నర్సాపురం గ్రామంలో పల్లెల వెంకట్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చూసి, తిరిగి పథకాలు కొనసాగాలంటే వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉన్న ఉత్తరాంధ్రను భూకబ్జా కలహాలతో వేడెక్కించారు : నందమూరి బాలకృష్ణ

విశాలాంధ్ర - యలమంచిలి : ఆంధ్రాలో ఉత్తరాంధ్ర ప్రశాంతతకు మారుపేరుగా ఉండేది నేడు భూకబ్జాదారులతో పగలు సెగలతో రగులు తున్నది వైసిపి ప్రభావమే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ. శనివారం సాయంత్రం యలమంచిలి పట్నంలో ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ గెలుపు కోసం ప్రచారానికి విచ్చేసిన హిందూపురం టిడిపి అభ్యర్థి, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నేటి వైసిపి పాలనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నాడు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి పెద్దపీట వేశారని, పేదలకు రెండు రూపాయలు బియ్యం పథకం, జనతా వస్త్రాలు, ప్రతి ఒక్కరికి నివాస గూడు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు ఎన్టి రామారావుకు దక్కుతుందని, తగనంతరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మహిళా అభ్యున్నతి కోసం డ్వాక్రా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి, రైతులకు సబ్సిడీ విత్తనాలు, షుగర్ ఫ్యాక్టరీల అభివృద్ధి, కార్మిక సంక్షేమం తదితర సంక్షేమ పథకాలు పెట్టి పేదరికం నుండి ఉన్నత స్థాయికి తీసుకొచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. నేడు కోటమే అభ్యర్థులను గెలిపించి మళ్లీ చంద్రబాబు ప్రజల్లో తీసుకు రావాలి, ప్రశాంతత వాతావరణం కల్పించాలని బాలకృష్ణ అన్నారు. మీరంతా సుందరపు విజయ్ కుమార్ కు గ్లాస్ గుర్తుపైన, ఎంపీ సీఎం రమేష్ కు కమలం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు దొండా కన్నబాబు, నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాలు ఇంచార్జి సుందరపు సతీష్, ఎంపీ అభ్యర్థి సోదరుడు సీఎం రాజేష్, రాజన రమేష్, ధూళి రంగనాయకులు, శ్రీరామదాసు, ఉమ్మడి పార్టీ మండల అధ్యక్షులు వసంతవాడ దిను బాబు, గొర్ల నానాజీ, బొద్దపు శ్రీను, జనపరెడ్డి నర సింగరావు, జనపరెడ్డి శ్రీను, లవదు లావరాజు, గుర్రాల శేఖర్, పల్లా సత్యనారాయణ, రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు నమ్మేది వైసీపీనే : లాలం రాంబాబు

విశాలంధ్ర - అచ్యుతాపురం : ప్రజలు నమ్మేది వైసీపీనే అని జడ్పీటీసీ లాలం రాంబాబు అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు (కన్నబాబు)కి మద్ద తుగా జడ్పిటిసి శనివారం మండలంలో సెజ్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరిగి ప్రతి పథకం ఇంటికి చేరాలన్న, అవ్వ తాతలకు పెన్షన్ ఇంటి వద్దకే చేరాలన్న, మహిళలకు పథకాలన్నీ అందాలన్నా, పేదలందరూ బాగు పడాలన్న జగనన్నను మరోసారి సీఎం చేసుకుంటేనే ఇవన్నీ జరుగుతాయని. జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కన్నబాబు రాజును, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఏటి ఈ వేషాలు...

అనకాపల్లిలో ఆలీబాబా హల్చల్

నిత్యం ప్రసంగాలలో జిల్లా ప్రజలపై చిన్న చూపు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో ఎన్నికలవేళ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్యాకేజీ టీవీ, సినీ స్టార్స్ చేస్తున్న హడా వుడి అంతా ఇంతా కాదు... టీవీ, సినిమాల్లో వేస్తున్న వేషాలు సరిపోవు అంటూ ఇక్కడ నేలబారు వేషాలు వేస్తున్నారు.. వాళ్ల వేషాలకు ఏమాత్రం తీసిపోకుండా... కూటమి బలపరిచిన బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ వేస్తున్న వేషాలపై జిల్లాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ఎన్నికలవేళ మీ వేషాలు మేము చూడలేకపోతున్నాం మహాప్రభో.. అంటూ ప్రజలు గుగ్గోలు పెడుతూ.. అయినా ఏటి ఈ వేషాలు అంటూ చీదరించుకుంటున్నారు. నిత్యం ప్రసంగాలలో జిల్లా ప్రజలపై చిన్న చూపు కూటమి బలపరిచిన బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ వ్యవహార శైలి, ఆయన నిత్యము చేసే ప్రసంగాలలో జిల్లా, జిల్లా ప్రజలపై ఆయనకున్న చులకన భావన స్పష్టంగా అర్థమవుతుంది. అనకాపల్లి జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, గ్రామాల్లో మరుగుదొడ్ల సమస్య, త్రాగునీటి సమస్య, వీధిలైట్ల సమస్య, మురికి కాలువల సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తాను గెలిస్తే అసలు సమస్యలే ఉండవని చెప్పడం చూస్తే కూటమిలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వ్యక్తులనే సీఎం రమేష్ టార్గెట్ చేస్తున్నారనే విషయం అర్థమవుతుంది. 2014లో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసి ప్రస్తుతం కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వ్యక్తులే అభివృద్ధిని

గాలికి వదిలేసి, అనకాపల్లికి అన్యాయం చేశారని విషయాన్ని సీఎం రమేష్ మాటల్లో అర్థమవుతుంది. ఇన్నేళ్ల అనకాపల్లి రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు అనకాపల్లి కోసం ఆలోచించలేదని, కనీసం పరిశ్రమలు కూడా తీసుకు రాలేదని వారి నిర్లక్ష్యం వల్లే యువత ఉద్యోగ ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని తాను గెలిస్తే పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు ఉప్పెనల వస్తాయని చెప్పడం గత నాయకుల అసమర్థతను అంగీకరించడమేనా.. అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది... గతంలోనే అభి వృద్ధిని గాలికి వదిలేసిన నాయకులను పట్టుకుని కూటమి అభ్యర్థులుగా నిలబెట్టడం ప్రజల్ని మోసగించడానికినా అనే ప్రశ్నకు సీఎం రమేష్ సమాధానం చెప్పాలి... ఏదో రాజకీయ లబ్ధికోసం, ఏది మాట్లాడిన ప్రజలు పట్టించుకోరులే.. అని ఆలోచనతో ఏది పడితే అది మాట్లాడుతూ.. గత పాలకులు అసమర్థులు, నేనైతేనే సమర్థుని అని సీఎం రమేష్ చెప్పడం చూస్తే "అవసరాల కోసం ఎలాంటి అడ్డదారులైన తొక్కుతారు అని ప్రజలు అనుకుంటున్నారు. ఎక్కడో కడప నుంచి వచ్చి జిల్లా నాయకుల ఉనికిని సీఎం రమేష్ ప్రశ్నిస్తున్న కూటమిలో కాకలు తీరిన వృద్ధ రాజకీయ ఉద్దండులు మౌనం వారి మునుగడకే ప్రమాదం కావచ్చు... జిల్లా ప్రజలు చాలా దుర్భర జీవితం గడుపుతున్నట్లు, తాను గెలిస్తే ప్రజల జీవితాలను మార్చేస్తానని పదేపదే చెప్పడం జిల్లా ప్రజలపై ఆయనకున్న అభిప్రాయం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు...

ఆలీబాబా హల్చల్.....

కూటమి బలపరిచిన బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను జిల్లా ప్రజలు ముద్దుగా ఆలీబాబా అంటూ పిలుచుకుంటున్నారు. ఆలీబాబా అరడజన్ దొంగలు కథ అందరికీ గుర్తుండే ఉంటుంది... ఆ కథలో ప్రధాన పాత్రను జిల్లా ప్రజలు సీఎం రమేష్ కు ఇచ్చేశారు... ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న రమేష్ అనకాపల్లి రావడానికి జిల్లాలో ఉన్న మైనింగ్ ప్రధాన కారణమని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. జిల్లాలో ఉన్న కొండలను కొల్లగొట్టి కోట్లాది రూపాయలను అన్యాయంగా, అక్రమంగా దోచుకున్న మైనింగ్ డాన్ శీను బాబుతో కలిసి పక్కా పథకం తోనే అనకాపల్లిని ఎంచుకున్నట్లు జిల్లాలో చర్చ జరుగుతుంది. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు ఈ ఆలీబాబా అండ్ బ్యాచ్ జిల్లాలో మైనింగ్ ను దోచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.. తస్మాత్ జాగ్రత్త.